# అందని ఆకాశకుసుమం



బందా సత్యవాణి

"చిన్నీ"

గుడి నుండి తిరిగివస్తున్న శారద తనని కాదేమో అనుకుంది మొదట.

"చిన్నీ" ఈసారి పిలుపు కాస్త దగ్గరగా వినిపించటంతో ఆగి వెనక్కి తిరిగి చూసింది. అతడు బాగా దగ్గరౌతున్నాడు.

"నన్ను గుర్తుపట్టలేదా చిన్నీ!"

"చిన్నీ" అన్న పిలుపు ఎక్కడో మారుమూల వున్న హృదయపు పొరల్ని సున్నితంగా తాకి కదిలిస్తు వుంటే శారద మనస్సు సంతోషంతో నిండి పోతుండగా "భలేవాడివే! నిన్ను మరిచిపోతానా రమేష్" అంది.

రమేష్ ముఖంలో వేయి దీపాల వెలుగు కన్పించింది, ఆ మాట వినగానే.

"థాంక్యు చిన్నీ! నన్ను నేను పరిచయం చేసుకోవాలేమో అని భయపడ్డాను సుమా!" అని సంతోషంతో వూపిరి వదిలాడు రమేష్.

"సరేగాని ఇంత హఠాత్తుగా ఎక్కడ నుంచి వూడిపడ్డావు' పెళ్ళి అయిందా! ఫామిలి ఎక్కడ?" అంది శారద ఫుల్‌స్టాప్, కామాలు లేకుండా.

"బాగుంది. మనమిద్దరం ఇలా రోడ్డుమీద ఇష్టగోష్టి మాట్లాడుకుంటే ట్రాఫిక్ బంద్" అని మట్కూ కలయజూచాడు రమేష్.

"అయితే మా ఇంటికి వెళ్ళి మాట్లాడు కుందాము పద" శారద రిక్షా పిలిచి మాట్లాడి ఎక్కికూర్చుంది. రమేష్ సందేహించడం చూసి "ఎక్కు రమేష్, ఏమిటి సందేహిస్తున్నావు" అని శారద అనగానే రమేష్ రిక్షాలో ఎక్కికూర్చున్నాడు.

ఇద్దరి ఆలోచనలతో శారద చెప్పిన చోట రిక్షా ఆగింది. ఇద్దరు ఈ లోకంలోకి వచ్చారు. రిక్షాకి డబ్బులు రమేష్‌ని వారించి తనే ఇచ్చి తాళం తీసి లోపలకి నడుస్తున్న శారదను అనుసరించాడు రమేష్. హాలులో అడుగు పెడుతూనే నిర్ఘాంతపోయి అట్లానే నిల్చుండిపోయాడు.

ఎదురుగా గోడమీద రెండు పెద్దఫోటోలు విరిసిన గులాబీ దండలతో అలంకరించబడివున్నాయి. ఒకటి శారద తండ్రి గోపాలరావుగారిది. రెండవది శారద భర్త చక్రవర్తిది.

"ఏమిటి అలా నిల్చుండిపోయావు? కూర్చో, మంచినీళ్ళు త్రాగుతావా?" శారద ముఖం కడుక్కొని టవల్‌తో ముఖం తుడుచుకుంటూ గదిలోకి వచ్చి అడిగేవరకు అలాగే నిల్చుండిపోయాడు దీర్ఘాలోచనతో రమేష్.

అక్కడనించి కదిలి కుర్చీ ఫ్యానుక్రిందకు లాక్కొని కూర్చున్నాడు.

"చిన్నీ! ఏమి జరిగిందసలు?" అడగలేక అడగలేక అడిగాడు చల్లని నీళ్ళతో గొంతు తడుపుకుంటు రమేష్.

"ఆయన పదేళ్ళ క్రిందట నన్ను ఏకాకిని చేసి వెళ్ళిపోయారు. ఇంతకాలం నాన్నగారు నాకు తోడుగావున్నారు ఉన్నట్టుండి ఒక సంవత్సరం క్రితం నా ఖర్మకు నన్ను వదలి ఆయన కూడా వెళ్ళి పోయారు." శారద కన్నులలో నీటిపొరలు కన్పించ నీయకుండా వుండేందుకు ప్రయత్నం చేస్తోంది.

శారద కట్టిన తెల్లని పాల నురగవంటి చీరకు, చిన్నబోయిన ముఖ కాంతికి – ఇప్పుడు తెలిసింది అర్థం రమేష్‌కి. శారదని ఇలా చూడాలనికాదు తను కోరుకున్నది. ఏనాడో దెబ్బతిన్న శారదని ఈనాడు ఓదార్చడం మానిన గాయాన్ని రేపటమే ఔతుంది. రమేష్‌కి ఎలా మాట్లాడాలో, ఏమి చేయాలో తోచటంలేదు.

"నా గొడవలకేమిటిగాని నీ సంగతి చెప్ప వేమిటి" శారద పెదవులపైకి నవ్వు తెచ్చుకుంటు అడిగింది.

"ఏమిచెప్పను చిన్నీ! అండమాన్స్‌లో చీఫ్ ఇంజనీర్‌గా జాబ్ వచ్చింది. ఈ పది సంవత్సరాలుగా నేను ఇటువైపుకి రాలేదు. నేను అక్కడే స్థిర పడిపోయాను. నేను ఇటు క్యాంపుకి వచ్చాను. ఇదే మొదటిసారి, నిన్ను చూస్తాననుకోలేదు." ఇంక రమేష్ గొంతు పెగలటంలేదు. కళ్ళలో నీళ్ళు తిరిగి గొంతు పూడిపోయింది.

"అమ్మా" అని అరుస్తు వుషారుగా వచ్చిన శేఖర్ అపరిచిత వ్యక్తిని చూసి సిగ్గుపడిపోయాడు.

"నాని అంకుల్‌కు నమస్తే చెప్పు." శారద ప్రేమగా శేఖర్‌ని దగ్గరకు తీసుకుంది. శారద చెప్పడంతో శేఖర్, రమేష్‌కు నమస్కరించాడు.

"వీడే ప్రస్తుతం నా ఆశా దీపం రమేష్. ఈ దీపపు వెలుతురులోనే నేను మనిషిగా తిరుగు తున్నాను" శారద కొడుకు తలనిమురుతూ అంది.

శేఖర్ పుస్తకాలుతీసుకొని లోనికివెళ్ళిపోయాడు.

శారద ఇచ్చిన కాఫీ, టిఫిన్ తీసుకొని లేచాడు రమేష్. అతనికి ఎన్నో మాట్లాడాలని, ఏమేమో చెప్పాలనివుంది శారదతో. కాని ఎలా మాట్లాడాలి; ఎలా మొదలుపెట్టాలి? తెలియటంలేదు.

"రమేష్ రేపు పండుగ కదా! ఇంటిదగ్గరే వుంటాను. రేపు వుదయం వచ్చెయ్యి. నీ సామాన్లు కూడా తెచ్చెయ్యి. నీవు క్యాంపు అయ్యేవరకు ఇక్కడే వుండాలి." శారద చెప్పింది.

"నీవు వద్దన్నా పండుగ నీ దగ్గరే చిన్నీ" రమేష్ మనసులో అనుకున్నది పైకి అనేశాడు

* * *

జీవితంలో మళ్ళీ కనిపించడనుకున్న రమేష్ ఈరోజు కన్పించడం తమాషాగా వుంది.

ఏనాటి రమేష్! ఇంకా తనని మర్చిపోలేదు. తనడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పనేలేదు. పెళ్ళి

సంగతి అడిగితే దాటేశాడు. ఇంతకాలం పెళ్ళి చేసుకోలేదా ?

తను అబద్ధం చెప్పింది రమేష్‌తో, నిజంగా రమేష్‌ని తను మర్చిపోలేదా ? రెండేళ్ళ వైవాహిక జీవితంలోను, ఈ పదేళ్ళ ఒంటరి జీవితంలోను రమేష్ అసలు గుర్తుకురాలేదు. తాను రమేష్‌ని మర్చిపోలేదు అని అనగానే అతని ముఖంలో వెలిగిన వెలుగును చూసి మనస్సు కలుక్కుమంది.

శారద కళ్ళు మూసుకుంది. మనస్సు కళ్ళెం లేని గుర్రంలాగా వెనక్కి, గడచిన గతస్మృతులలోకి, గతించిన అనుభవాలలోకి పరుగులు తీసింది.

* * *

గోపాలరావు లక్ష్మమ్మల సంతానం నలుగురు ఆడపిల్లలు. అందరిలో చిన్నది శారద. దీపావళి రోజున పుట్టిందని కడసారపుదని ముద్దుగా ''చిన్ని'' అని పిలిచేవారు. చిన్ని అంటే అందరికి అంతులేని అభిమానం. ఆయనకు ఎదురుచెప్పే ధైర్యం ఎవ్వరికి లేదు. అందరికి సింహస్వప్నం.

రమేష్ పేదవాడు. వారాలు చేసుకుంటూ డిగ్రీ చదువుతున్నాడు. వారానికి రెండు రోజులు గోపాలరావుగారి ఇంట్లో భోజనం. అప్పుడప్పుడు ఫీజులకు, బట్టలకు కూడా సాయం చేసేవారు. రమేష్ అంటే ఆయనకు చాలా అభిమానం, అనురాగం. పండుగలకు భోజనం ఎక్కడా చేయకూడదు. వారి ఇంట్లోనే! ఆ యింట్లో ఒక సభ్యుడుగా వుండేవాడు.

అప్పుడే రెక్కలు విప్పుకుంటున్న ''చిన్ని''ని అందని పువ్వు అని తెలిసినా రమేష్‌కి చిన్ని అంటే అంతులేని అనురాగం. అవధులులేని ఆరాధన. తనది అత్యాస అని తెలిసినా మనస్సు అతని మాట విననంటున్నది. అదృష్టం ఏమిటంటే చిన్ని కూడా తనంటే అభిమానం చూపటం, తనంటే ఇష్టపడడం. అతనిని చూడగానే సిగ్గుతో కనురెప్పలు వాలిపోయి గులాబి బుగ్గలు కందిపోయేవి. అది గ్రహించిన రమేష్ పొంగిపోయేవాడు. చిన్ని మనసులో రమేష్‌కి మంచి స్థానమే లభించింది.

కాని సింహంలాంటి గోపాలరావుగారి రూపం అతనిని చిన్ని దగ్గర అతిచనువును, చొరవను తీసుకోనివ్వలేదు.

# అందని ఆశాకుసుమం

రమేష్ ఆఖరి సంవత్సరం శ్రద్ధగా చదువుతున్నాడు.

చిన్నికి పెండ్లి సంబంధం తీసుకొచ్చారు గోపాలరావుగారు. పెండ్లికొడుకు ఇంజనీరు, పేరు చక్రవర్తి. అయిష్టంగానే కూర్చుంది పెండ్లి చూపులకు శారద. పెండ్లికొడుక్కి నచ్చింది శారద. ''వికసిస్తున్న గులాబిమొగ్గ'' ఎవరికి మాత్రం నచ్చదు ?!

పెండ్లి నిశ్చయమైనది. ''చిన్ని'' గుండెల్లో రాయి పడింది. భయపడుతూ మనసులోని మాట తల్లి లక్ష్మమ్మ చెవిన వేసింది. అది విని గోపాలరావు మండిపడలేదు. రెండు మూడు రోజులు మౌనంగా వూరుకుని పండగకు వచ్చిన రమేష్‌ని, చిన్నిని పిలిచేరు. రమేష్ గుండె దడ అతని ముఖంలోనే కనపడుతోంది. చిన్ని వణికిపోతోంది. ఆయన తత్వానికి విరుద్ధంగా కేకలు వెయ్యకుండా శాంతంగా వుండటం వారికి మరీ భయం కలిగిస్తోంది.

''చిన్నీ ! నీ భవిష్యత్తు గురించి ఆలోచించవలసిన బాధ్యత నాదే అనుకున్నాను నిన్నటివరకు, నీకు సంపూర్ణమైన స్వేచ్ఛనిచ్చిన నేను. కాని నీ గురించి నీవే ఆలోచించుకోగలవని తెలిసింది. మంచిది. నీవు రమేష్‌ని పెండ్లి చేసుకొని వెళ్ళిపోవచ్చు. ఇక ఒక్క క్షణంనుంచి నీకు ఈ ఇంటికి ఎల్లాంటి సంబంధము వుండదు.''

ఆయన మాటలు వింటూనే బావురుమంది చిన్ని.

''రమేష్! మంచివాడుగా నీవు అంటే నాకు అభిమానం, అనురాగం వున్నాయి. కాని అవి అల్లునిగా చేసుకునేటంత గొప్పవి కావు. చిన్ని భవిష్యత్తు గురించి చాలా గొప్పగా వూహించుకున్నాను. చదువుకుంటున్న చిన్ని లోకజ్ఞానవాది కాదు. కాని... నీ కిష్టమైతే ఇప్పుడే చిన్నిను తీసుకొని వెళ్ళిపో. మళ్ళీ నాకు జన్మలో ముఖం చూపించవద్దు'' అని గంభీరంగా చెప్పి పడకకుర్చీలో కళ్ళు మూసుకొని అల్లాగే వుండిపోయారు.

రమేష్ ఆలోచనలోపడ్డాడు. తను ఇప్పుడు చిన్నిని తీసుకొని ఎక్కడకి వెళ్ళగలడు ? ఎలా పోషించగలడు ? చదువు పూర్తికాలేదు. ''నా'' అనేవారు తనకు ఎవ్వరు లేరు ! తల దాచుకునేందుకు నీడ లేదు. చిన్ని అల్లారుముద్దుగా పెరిగింది. ఆమె అందమైన భవిష్యత్తు తనవలన నాశనం కాకూడదు. తనని అభిమానించిన తండ్రిలాంటి గోపాలరావుగారికి తాను ద్రోహం చెయ్యలేడు. పేదవాడికి ప్రేమించే హక్కు లేదు. అర్హత అసలే లేదు అనుకున్నాడు.

సరిగ్గా చిన్ని కూడా అదే ఆలోచిస్తున్నది. తనవలన రమేష్‌కి, తండ్రికి మధ్య వైరం తను భరించలేదు. నెమ్మదిగా తల ఎత్తి రమేష్‌వంక చూసింది. రమేష్ తనవైపు అసహాయంగా చూస్తున్నాడు. తనకు జాలి, దుఃఖం రెండు ఒక్కసారి పెల్లుబికి వచ్చాయి. ''క్షమించండి నాన్నగారు! మీ ఇష్టం వచ్చినట్లు చెయ్యండి'' అని గిరుక్కున లోపలికి వెళ్ళిపోయింది.

''క్షమించండి బాబుగారు ! నేను మీకు ద్రోహం చెయ్యాలనుకోలేదు. వయసులో ఆలోచించే శక్తి నాకు లేదు. నా తొందరపాటుకు క్షమించండి'' అని ఆయన పాదాలమీద జంజల కన్నీళ్ళు కురిపించాడు.

''నాకు తెలుసు రమేష్ ! నీవు నీతిపరుడివి. జరిగింది మర్చిపో. పెళ్ళి పనులు నీవే జరిపించు. ముహూర్తం త్వరలో నిశ్చయమైనది. ఇకనుంచి ఇక్కడే వుండిపో''. ఆయనకు ముందే తెలుసు యిలా జరుగుతుందని.

* * *

పెళ్ళి రోజు —

చక్రవర్తి తన మెడలో తాళి కడుతుండగా ఓ మూల సర్వం పోగొట్టుకున్నవాడిలా తనవైపే చూస్తూ వెచ్చటి రెండు కన్నీటిబొట్లు విడిచాడు రమేష్. అది చూసిన శారద మనసు చలించింది క్షణంసేపు. ఈ క్షణంనుండి తనింక రమేష్‌కు దూరం అయిపోయింది. తాను రమేష్‌ను తలుచుకోకూడదు.

తొలి రాత్రి —

పాలగ్లాసు స్టూలుమీద పెట్టిన శారద తలలోని మల్లెల వాసన చూస్తూ అడిగేడు చక్రవర్తి — ఈరోజునుంచి నీవు చిన్నపిల్లని కావు. చిన్నపిల్లలను పిలిచినట్లు ''చిన్నీ'' అని పిలువను. ''శారదా'' అని పిలుస్తాను. నీకు ఏమైనా అభ్యంతరమా ! అతని మాటలలోని తియ్యదనం, ప్రేమ వింతగా తోచాయి. తన అదృష్టానికి పొంగిపోయి మనస్పూర్తిగా చక్రవర్తి కౌగిట్లో ఒదిగిపోయింది శారద.

* * *

రెండేళ్ళ దాంపత్య జీవితంలో రమేష్‌ని పొందలేకపోయానన్న ఆలోచన ఎన్నడూ రాలేదు శారదకి. అంత అపురూపంగా చూసుకుంటున్నాడు చక్రవర్తి. కారు, హోదా అన్నీ వున్నాయి.

ఎప్పుడైనా ఒంటరిగా వున్నప్పుడు అనుకునేది ''ప్రేమ కూడా ఒక మొక్కలాంటిదే! చక్కగా కుదురుచేసి నీరు పోసి శ్రద్ధగా పెంచితేనే, మొక్క పూవులు పూసి కాయలు కాస్తుంది. అన్నీ అనుకూలంగా వుండి, సవ్యంగా వుంటేనే నాలుగు కాలాలపాటు మొక్క పచ్చగా వుంటుంది. ముఖ్యంగా

## కాంతిరేఖలు — బండి లక్ష్మీనరసింహారెడ్డి

కరుణ —
అది అపారమైన నిధి (క్షితి)
ఒక దయామయుని మతి,
జీవిత గమనపు ద్యుతి...

కిరణం —
ఒక మేధావి మస్తకం,
అతి మహోజ్జ్వల తేజం,
జీవన భృతి కాశావహం...

చందనం —
మంచి మనసుకు నిదర్శనం,
ఉత్సుకతకు మహోత్సవం
పవిత్రతకు సంకేతం...

ఉదయం —
మతి వికాసానికి చిహ్నం,
ఆమని కది రమణీయం,
కోటి ప్రభల విన్యాసం...

సూర్యుడు —
జీవకోటి కాత్మీయుడు,
అత్యంత ప్రతిభావంతుడు,
కడు నిష్కామ కర్ముడు...

చంద్రుడు —
చల్లని మనసున్నవాడు,
కృపారస మందించువాడు,
తన ఒడిలో లాలించువాడు...

## గుంపులో గొంతు

మా ఇంటిముందు వీధిలో
ప్రవహించే ధ్వనులు
కిటికీలోంచి వచ్చే రకరకాల గాలులు
చూపుల్ని చీలుస్తూ పరుగెత్తే దృశ్యాలు
ఇంత గందరగోళంలో
మునిగాళ్ళమీద నిలబడైనా
కాలంలా విస్తరిస్తాను
పక్కన పడున్నానే పైకి పాకుతాను
గుండెలో—గొంతులో—లోలో నిండిన నేను
నేను నేనుగా మిగులుతాను!

— ఓంకార్

ప్రేమ అనే నీరు లేకపోతే, డబ్బు అనే ఎరువు లేకపోతే ప్రేమ వృక్షం రెండవ రోజు ఎండి ఎండిపోతుంది.

ఫూహించనంత వేగంగా రోజులు నిముషాలుగా గడచిపోయాయి, తన నూతన జీవితం ప్రారంభించి. పెళ్ళి రోజు కానుకగా ఆరు నెలల్లో పాపాయిని అందించబోతున్న వార్తను చక్రవర్తి చెవిలో వేసింది సిగ్గుపడుతూ శారద.

అది విన్న వెంటనే చక్రవర్తి శారదను కౌగలించుకొని పొంగిపోయాడు. "అబ్బా! ఇంకా ఆరు నెలలా!" అన్నాడు ఆగలేనట్లుగ. అతని ఆత్రుతకు నవ్వుకుంది. తనకి మాత్రం లేదు? బాబుని ఎప్పుడు చూసుకుందామా అని?

మొదటి కాన్పుకి పుట్టింటికి వచ్చిన శారదకు రమేష్ చదువు పూర్తిచేసుకుని ఆ వూరు వదిలి వెళ్ళిపోయినట్లు తెలిసింది. ఏమీ బాధ అనిపించ లేదు శారదకు. "తను ఎంత తేలికగా మర్చిపోగలి గింది రమేష్‌ను" అనుకుంది ఆశ్చర్యంగా.

చక్రవర్తి, శారదలు కోరుకున్నట్లుగా బాబు పుట్టేడు. శారద ఆనందానికి అవధులు లేవు. టెలిగ్రాం అందుకుని వారం రోజులు శలవుపెట్టి వచ్చాడు కారు తీసుకొని, బాబును చూడటానికి చక్రవర్తి.

రెండు రోజులు సరదాగా గడిచిపోయాయి. మూడవ రోజు ఆఫీసునుండి వెంటనే రమ్మని టెలిగ్రాం వచ్చింది. బాబును వదల్లేక వదల్లేక కదిలాడు చక్రవర్తి. కారుదాకా వచ్చి వీడ్కోలు చెప్పింది శారద. కారుచీకట్లు చీల్చుకుంటూ కొంత దూరం వెళ్ళేసరికి అక్కడ ... అమావాస్య చీకట్లో నలుగురు రౌడీలు ఒక యువతిని బలాత్కరించి చంపబోతుండగా చక్రవర్తి కారు ఆపి వారితో పోరాటం మొదలుపెట్టాడు. ఆ రౌడీలు చక్రవర్తిని దారుణంగా కొట్టి రోడ్డు ప్రక్కన పడేసి అతని దగ్గరున్నదంతా దోచుకొని పోయారు. అతని మంచితనం శారద జీవితంలో తీరని శాపంగా మారింది. తెల్లవారిన తరువాత

## అందని ఆశాకుసుమం

తెలిసిన వ్యక్తులు కారులో చక్రవర్తిని హాస్పిటల్‌లో చేర్చి ఇంటికి వచ్చి కబురు తెలిపారు.

ఆ రోజు దీపావళి. బాబుని తీసుకొని తండ్రితోపాటుగా తాను ఆసుపత్రి జేరింది.

అప్పుడే స్పృహలోకి వచ్చిన చక్రవర్తి తన చేతిని అతని చేతిలోనికి తీసుకొని "శారదా! నా కోసం బాధ పడకోయ్. నా కసలు మిమ్మల్ని వదిలిపెట్టి అప్పుడే వెళ్ళిపోవాలని లేదోయ్. కాని తప్పదు. బాబును జాగ్రత్తగా పెంచి పెద్ద చేయవలసిన బాధ్యత నీకే అప్పజెప్పుతున్నాను. నాది ఒక చిన్నకోరిక. మళ్ళీ జన్మవుంటే నువ్వేకావాలి నాకు. ఈ జన్మలో నిన్ను సుఖపెట్టలేకపోయాను. నీవు నా కోసం బాధ పడకు!" అంత బాధలోను ధారగా కారిపోతున్న నా కన్నీళ్ళను చిరునవ్వుతో తుడిచి, తన చేతిని బాబు మీదవుంచి దీర్ఘనిద్రలోకి జారుకుని కళ్ళు మూసు కున్నాడు నిశ్చింతగా, శాశ్వతంగా.

కొండంత చీకట్లో గోరంత దీపాన్ని వెలిగించిన వెలుగే నా ఆశాదీపం. వాడికోసమే తన మనసును మార్చుకొని తన భర్త ఆశను నెరవేర్చటం కోసం పాషాణంగ మార్చుకుని, వాడి భవిష్యత్తు తీర్చి దిద్దడం కోసం పూనుకుంది.

గోపాలరావుగారు మాత్రం కూతురి జీవితం చూసి కృంగిపోయాడు. ఇరవై ఏళ్ళైనా నిండని పండంటి బ్రతుకులో అప్పుడే అన్నిటికి దూరమై, ఎండి మోడులా తనముందు తిరుగుతుంటె ఆయన గుండె చెరువైపోయేది. చక్రవర్తి అస్థివ్యవహారాలు, ఆఫీసుకు సంబంధించిన డబ్బు పరిష్కారం చేయగా వచ్చిన యాభైవేలు బ్యాంకులో వేశారు శారద పేరున.

తండ్రి ధైర్యం తెచ్చుకుని శారదను పై చదువుల వైపుకు మళ్ళించి ప్రోత్సహించారు. ఆయన ప్రోత్సాహంతో ప్రైవేటుగా బి. ఏ. పూర్తి చేసింది. భర్త ఆఫీసులో అతికష్టంమ్మీద ఉద్యోగం ఇప్పించారు.

"హమ్మయ్య! జీవితంలో తను స్థిరపడినట్లే" అనుకుంది.

బాబుకు పసితనంలోనే తనను శాశ్వతంగా వదలివెళ్ళిన తండ్రి అంటే ఎంతో ప్రేమ. వయస్సుతోబాటే తండ్రిమీద ప్రేమకూడా పెరుగు తోంది వాడికి. నాని తన ప్రాణం. నాని తన సర్వస్వం. ఎక్కడో తొలికోడి కూసింది. శారద కలత నిద్రలోకి జారింది.

* * *

ఉదయం పదిగంటల వేళ --

రమేష్ సూట్‌కేస్‌తో ప్రవేశించాడు. అప్పటికి పిండివంటలతో సహా పూర్తి చేసుకుని వంట ఇంటిపని పూర్తిచేసి రమేష్ రాకకోసం ఎదురు చూస్తోంది శారద.

రమేష్ డ్రస్ మార్చుకుని కుర్చీలో కూర్చుని శారదతో కబుర్లు చెప్తున్నాడు. భోజనాల టైమయింది. భోజనం వడ్డించేందుకు వంటగదిలోకి వెళ్ళింది శారద. "అంకుల్, మా నాన్నగారు మీరు మంచి స్నేహితులట కదా! అమ్మ చెప్పింది."

ఎందుకలా చెప్పిందో అర్థంకాక, కాదంటే బాగుండదని "ఔను బాబు" అన్నాడు.

"అంకుల్, మా నాన్నగారికి దేవుడంటె చాల ఇష్టం. ఆయన చాలా మంచివారట కదా! అందుకే దేముడు మా నాన్నగారిని త్వరగా తీసుకొని వెళ్ళాడు అని అమ్మ బాధపడుతుంది." శేఖర్ మాటల్లో తండ్రిపట్ల ధ్వనిస్తున్న ప్రేమానురాగాలకి చలించి పోయాడు రమేష్.

ఇంతలో లోపలనుంచి భోజనాలకు శారద పిలవటంతో ఇద్దరు వెళ్ళారు. భోజనాల దగ్గర ఏవేవో సరదాగా కబుర్లు చెప్పటం మొదలుపెట్టాడు శేఖర్.

"అంకుల్! నాన్నగారికి గుత్తివంకాయ కూరంటే, పాయిసం అన్నా భలే ఇష్టమట కదా!" అన్నాడు గిన్నెలవైపు చూస్తూ.

"నానీ, భోజనం దగ్గర మాట్లాడకూడదని ఎన్నిసార్లు చెప్పాను. కానీ!" అని మందలింపుగా అన్నది శారద.

భోజనం తరువాత కూడా శేఖర్ తన తండ్రి గురించి అడిగిన ప్రశ్నలకు జవాబులు వెతుక్కోవలసి వచ్చింది రమేష్‌కి. సమయానికి తోచినవి చెప్పేడు.

శారద తన భోజనం ముగించి వంటఇల్లు సర్ది వచ్చేసరికి శేఖర్ నిద్రలోకి జారుకున్నాడు. రమేష్ టేబుల్‌పైన వున్న శారద ఫోటోని తదేకంగా చూస్తు కూర్చున్నాడు.

"చిన్నీ! నీకీ లైఫ్ బోరుగా లేదా? ఎన్నాళ్ళిలా వుంటావు."

## కక్ష్యలో ఎనిమిది ఉపగ్రహాలు

కాస్మాస్–1250 మొదలు కాస్మాస్–1257 వరకూ వరుస సంఖ్యలో 8 కృత్రిమ భూ ఉపగ్రహాలను సోవియట్ యూనియన్ మార్చి నెల 6వ తేదీన ప్రయోగించింది. ఈ ఎనిమిది ఉపగ్రహాలూ ఒకే ఒక బూస్టర్ రాకెట్ ద్వారా కక్ష్యలోకి ప్రవేశపెట్టబడినాయి.

బాహ్యాంతరిక్ష పరిశోధనకు ఉద్దేశించిన శాస్త్రీయ పరికరాల ఈ ఉపగ్రహాలలో ఉన్నాయి.

భూమికి 1500 కిలోమీటర్ల గరిష్ట దూరంలో, 1450 కిలోమీటర్ల కనిష్ట దూరంలో, 74 డిగ్రీల వాలులో, 115 నిమిషాల కొకసారి ఈ ఉపగ్రహాలు భూ ప్రదక్షిణం చేస్తూ వున్నాయి.

ఈ ఉపగ్రహాలలో శాస్త్రీయ పరికరాలతో పాటుగా కక్ష్యలోని ధాతువులను లెక్కించే రేడియో యంత్ర వ్యవస్థలు, సేకరించిన పరిశోధనా ఫలితాలను భూమికి తిరిగి ప్రసారం చేసే రేడియో టెలిమెట్రిక్ వ్యవస్థలు వున్నాయి. ఈ ఉపగ్రహాలలోని యంత్ర వ్యవస్థలన్నీ సజావుగా పని చేస్తున్నాయి.

''భలేవాడివే రమేష్. నాకు తోడు బాబు వున్నాడు. నేను అడిగిన ప్రశ్నలకు ఇంతవరకు నీవు ఏమి జవాబు చెప్పలేదు! పెళ్ళి ఎప్పుడు జరిగింది? పిల్లలు ఎందరు? నా ప్రశ్నను దాటేశావు. ఇప్పుడు వదలను.''

రమేష్ చెప్పక తప్పలేదు. ''చిన్నీ! నా జీవితంలో నేను మరొకరికి చోటు ఇవ్వలేదు. పెళ్ళి చేసుకోవాలన్న ఊహకూడా నాకు కలగలేదు.''

రమేష్ జవాబు విన్న శారదకు కన్నీళ్ళు కారాయి. ''రమేష్! నీ జీవితంలో ఎంత అమూల్యమైన జీవితాన్ని పోగొట్టుకున్నావు.'' ఏ మధురమైన స్మృతులు లేక, ఏ రుచులు ఎరుగక అసలు అతనెంత కాలం వృధాచేసాడు తనకోసం. తననంత గాఢంగా ప్రేమించాడా రమేష్? అంతటి ప్రేమకు తనేవిధంగా అర్హురాలు? అతడి ఆరాధనకి చలించి పోయింది శారద.

''అవును చిన్నీ, నేను పోగొట్టుకున్న జీవితం ఎంత అమూల్యమైనదో ఇప్పుడు తెలిసి చాలా బాధ పడుతున్నాను.'' రమేష్ భావం అర్థం అయింది శారదకి.

రమేష్ లేచి సూట్‌కేసు తెరిచి అందులో నుంచి చిన్న ప్యాకెట్టుతీసి ఇచ్చాడు శారదకు.

''చిన్నీ! ఇది నీకు పుట్టినరోజు కానుక. ఈ మాత్రం అర్హత నాకు వుందనుకుంటాను. ఇది నువ్వు స్వీకరిస్తే జీవితంలో పోగొట్టుకున్నది తిరిగి పొందగలనేమో! లేకపోతే నా జీవితం ఇంతేనేమో'' రమేష్ గొంతు స్థిరంగా ధ్వనించింది.

శారద వణుకుతున్న చేతులతో ప్యాకెట్టు విప్పి చూసింది. మెరిసిపోతున్న వెండి కుంకుమభరిణె. మూతతీస్తే అందులో ఎర్రగా ధగధగ మెరిసిపోతున్న కుంకుమ. ఈసారి నిర్ణయం తనది. తన తండ్రి వున్నా సంతోషంగా ఆశీర్వదించేవాడు. తనని మళ్ళీ పెళ్ళి చేసుకోమని ఒప్పించేందుకు ఎన్నోసార్లు ప్రయత్నించాడు. నెమ్మదిగా అంది — ''రమేష్! నన్ను ఆలోచించుకోనివ్వు.''

# అందని ఆశాకుసుమం

''చిన్నీ! ఈ రోజంతా ఆలోచించుకో. రేపు వుదయమే నేను వెళ్ళిపోతాను. బాబు విషయంలో నీకెల్లాంటి సందేహము వద్దు. వాడికి ఏ లోటు రానివ్వను.'' అన్నాడు గబగబా రమేష్.

* * *

ఆ రోజు శేఖర్ అడిగిన చోటల్లా తిప్పి సాయంత్రం దీపాల శోభను చూసి ఇల్లు చేరేరు, రమేష్, శేఖర్.

శారద మనసు పరిపరివిధాల ఆలోచనలతో నిండిపోయింది. తనకోసం జీవితం శూన్యం చేసుకొన్న రమేష్ — రెండు సంవత్సరములు జీవితానికి సరిపడ అనుభవాలను పంచి ఇచ్చిన భర్త చక్రవర్తి. తనమీదే ఆధారపడిన పసివాడు శేఖర్. ఎటు నిర్ణయించలేక ఆ రాత్రంతా ఆలోచించి ఒక నిశ్చయానికి వచ్చింది శారద.

మరునాడు ప్రొద్దునే లేచి కాఫీ, టిఫెన్ అయిన తరువాత ప్రయాణమైనాడు రమేష్. అతనికి అడగాలని వున్నా అడగలేక, శారద ముఖం చూడలేక పోతున్నాడు. తన ప్యాకెట్టును భద్రంగా బీరువాలో పెట్టం చూసి రమేష్‌కు క్రొత్త చిగుళ్ళు వేస్తున్నాయి.

శారదకు, శేఖర్‌కు వీడ్కోలు చెప్పి రమేష్ రిక్షాలో ఎక్కుతుండగా ''రమేష్, నీ ప్రశ్నకు జవాబు నీ సూట్‌కేసులోనే వుంది'' అన్నది నెమ్మదిగా.

రిక్షా కదిలింది నెమ్మదిగ. ట్రెయిన్‌లో ఎక్కిన రమేష్‌కి తన మనస్సు కూడా శారద జవాబుకు అంత వేగంగా వురకలువేస్తోంది. దడదడలాడే మనస్సుతో సూట్‌కేసు తెరిచాడు రమేష్. తనకోసం తినుబండారలతోపాటు ఒకచిన్న అట్టపెట్టెలో ఒక కాగితం మడత, తన ప్యాకెట్టు కనబడింది రమేష్‌కి. ఆతృతగా కాగితం మడతను విప్పి చదవసాగాడు —

''డియర్ రమేష్,

నిశ్చలమైన సరస్సులావున్న నా జీవితంలో మళ్ళి నీవు ప్రవేశించి నా మనస్సులో కల్లోలం రేపావు. పదహారేళ్ళ వయస్సులో తొలి వయసు వేడిలో నీ వంటె ప్రేమ కలిగిన మాట నిజం. కాని ఆయన తాళి కట్టిన క్షణం నిన్ను పూర్తిగా మర్చిపోయాను. నా భర్తతో జీవితం పంచుకున్నాక నీవు ఎప్పుడు గుర్తుకురాలేదు. ఆయనతో నేను గడిపిన గత అనుభవాలు, అనుభూతి సజీవంగా నాలో ఎప్పటికి కదులుతూనే వుంటాయి. పెళ్ళి అయిన తరువాత ప్రేమ చిరస్థాయిగా నాలో జీవితాంతం కదులుతూనే వుంటాయి. ఆయనకి నేను ద్రోహం చెయ్యలేను.

వానికి తండ్రి అంటే అపరిమితమైన ప్రేమ. వాడికి తండ్రిగా ఆయన వాడి చిన్నారి మనస్సులో నాటుకుపోయారు. వాడు కలలోకూడా మరొక వ్యక్తిని తండ్రిగా ఆ స్థానంలో వూహించలేడు. వాడు పసివాడు, వూహ తెలియని పిల్లవాడు కాదు. వాడికి ప్రపంచపు వూహలు తెలుస్తున్నాయి. వాడికి నీవు ''అంకుల్''వి మాత్రమే! వికసిస్తున్న వాడి మనస్సులో తండ్రిగా నీకు స్థానం లేదు. దానికి బదులు అసూయ, ద్వేషాలుకు చోటు ఇవ్వకు. నీవు ఇచ్చిన బహుమతులు వాడు ఎంతో ప్రేమగా స్వీకరించాడు.

రమేష్! నేను జీవిస్తున్నది వాడికోసం. వాడి చిన్నారి మనస్సుకి కష్టం కలిగించే పని ఒక్కటి కూడా చెయ్యలేను. ఇప్పుడు నేను ఆనాటి నీ ''చిన్ని''ని కాను, బాధ్యత గల ఒక తల్లిని మాత్రమే. ఒక బాబుకి తల్లిగా నా బాధ్యత బరువులతో నిండిన జీవితం మలుపు తిప్పి, లేనిపోని సమస్యలకు గురి కాలేను. నేను ఇప్పుడు ఒక కొడిగట్టిన దీపాన్ని.

రమేష్! నీవు ఈ చిన్ని మనస్సులో చిన్ననాటి స్నేహితుడిగా ఎప్పుడూ అభిమానం వుంది. నీవు వచ్చే దీపావళికి సతీసమేతంగా నా ఇంటికి వచ్చి నాకు మనఃశోభని లేకుండా చెయ్యి. ఇప్పటికైనా నా ఆశలదీపాన్ని కాంతివంతం చెయ్యి. జీవితంలో స్థిరపడి క్రొత్త జీవితం ప్రారంభించు. క్రొత్త కాంతులతో నీ జీవితం వేయి దీపాలతో వెలగాలని కోరుకొంటున్నాను. ఈ కుంకుమ నీ భార్య నుదుటికి దిద్ది నా ఆశలు, ఆశయాలు నెరవేర్చు. నీకు నిరాశ కలిగించినందుకు నన్ను క్షమించమని కోరుతున్నాను.

నీ ''చిన్ని'' కాలేని
శారద''

రమేష్ చేతిలోని కాగితం గాలికి రెపరెప లాడుతోంది. అతని వూహలలాగా మిణుక్ మిణుక్‌మనే దీపాల కాంతిలో అతని మనస్సు ''చిన్ని! నాకు ఏనాటికి అందని పువ్వువే. శివుని గుడిలోని ఆకాశ దీపం ఎవరికి అందదు. నేను అందుకోలేని ఎత్తులో వున్న నిన్ను ఎన్నటికి దరిచేరలేను.'' అని దీర్ఘంగా నిట్టూర్చాడు రమేష్. ★



← 'జేగంటలు'లో ప్రతాప్, అల్లు, రాళ్ళపల్లి